


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

27 గురువారం ఆగస్టు 2026 పేజీలు: 3

## దొరకుంట రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి



**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)** సూర్యాపేట జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోదాడ (మం) ద్వారకుంట దగ్గర కంటైనర్‌ను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టిన ఘటనపై మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ప్రభుత్వ సీఎస్‌ను ఆదేశించారు.

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

- తపస్ ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమం
- పాల్గొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి






**నల్లగొండ-- ఆగస్టు 26 (సత్య నిష్ఠ)** ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి అన్నారు. నల్గొండ పట్టణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించే గురువందన కార్యక్రమం జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వ ప్రభుత్వం ఉపాధ్యాయ గౌరవాన్ని పెంచేలా చూడాలని దరఖాస్తుల ద్వారా ఉపాధ్యాయుల సన్మానించే విధానానికి స్వస్తి పలకాలని కోరారు. నాణ్యమైన విద్య ద్వారానే వికసిద్భారత్ కు పునాది అవుతుందని తరగతి గదిలలో జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుడు కీలక భూమిక పోషిస్తారని వారు అన్నారు.ప్రధాన వక్తగా విచ్చేసిన భాస్కర్ యోగి గారు మాట్లాడుతూ విలువలు బోధించాలి రామాయణ మహాభారతాలలో ఉన్నటువంటి అవునొచ్చని విద్యార్థులకు తెలియజేశారు చిన్నచిన్న కథల రూపంలో అవగాహన కల్పించాలని కోరారు.సమాజంలో నైతిక విలువల పతనం అయితే సమాజం విలువ తగ్గుతుంది.పాఠశాలలోనే సంస్కారాల నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. సమాజంలో ఉన్నత స్థాయి ఉద్యోగ పరీక్షలకు పోటీపడే పేద విద్యార్థులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత కోచింగ్ మరియు మెటీరియల్ అందజేయడం జరుగుతుం దని, సమాజంలో అణగారిన వర్గాల పిల్లల చదువు కోసం ఇతోధిక సాయం చేయటానికి సిద్ధంగా ఉన్నానని బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి గారు హామీ ఇచ్చారు...తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య మాట్లాడుతూ ఉపాధ్యా యులు నిబద్ధతతో పనిచేస్తూ గురువు ఔనత్యాన్ని పెంచాలి. జిల్లా స్థాయి ఉపాధ్యాయులుగా ఎన్నికైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్,రాష్ట్ర బాధ్యులు పర్వతం సంధ్యారాణి, ఇరుగు శ్రీరాములు, కట్టెబోయిన శ్రీనివాస్, కొమిరెల్లి భాస్కర్ రెడ్డి, కంచనపల్లి విజయ్ కుమార్, వివిధ మండలాల మండల విద్యాధికారులు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలప ధరల పెంపునకు టింబర్ డిపో ఓనర్ల కమిటీ తీర్మానం

- సెప్టెంబరు 1 నుంచి సామిల్ టింబర్ రేట్లు పెంపు
- అధ్యక్షులు చెన్నమల్లు నరసింహచారి



**కోదాడ - ఆగస్టు 26 (సత్యనిష్ఠ)** కలప (చెట్టు) ముడి సరుకు దొరకడం (కొను గోలు చేయటం) కష్టంగా మారడం వల్ల మరియు కార్మికుల కూలీలు పెరగడం తో సామిల్ మరియు టింబర్ డిపో ఉత్పత్తుల ధరలను పెంచాలని నిర్ణయిం చినట్లు కోదాడ సామిల్ అండ్ టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్నమల్లు నరసింహచారి తెలిపారు. బుధవారం పట్టణం లోని సంఘ కార్యాలయంలో ఆ సంఘం యజమా నుల సమావేశం నిర్వహించారు. కలప దొరకక పోవడం, రవాణా ఖర్చు మరి యు కార్మికుల ఖర్చులు పెరగడంతో వ్యాపారం నిర్వ హించడం భారం అవు తోందని, అందుకే ఈ నిర్ణయం తీసుకు న్నా మని వివరించారు. సెప్టెంబర్ 1 నుంచి పెంచిన కొత్త ధరలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర నాయకులు గొల్లపల్లి అనిల్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి వేణుగోపాల్, కోశాధికారి గొల్లపల్లి బాలకృష్ణ, పమ్మి ఉపేంద్రచారి, పమ్మి నాగ బ్రహ్మచారి, లక్ష్మణ రావు, ఇటికాల శివ బ్రహ్మ చారి, భరత్ పటేల్, కొత్త శంకర్, అనంత రాములు, రంజిత్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ ప్రవేశాలకు వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

**నల్లగొండ-ఆగస్టు 26( సత్య నిష్ఠ):** నల్లగొండ: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ--బాలికల/న్యూ), నల్లగొండలో 2026--27 విద్యా సంవత్సరానికి అప్రెంటిస్‌షిప్ ప్రవేశాల కోసం వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జంజిరాల వెంకన్న తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.అభ్యర్థులు 25-08-2026 నుంచి 05-09-2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులుhttps://iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అనంతరం దరఖాస్తు ప్రింట్ తీసుకుని అవసరమైన ధ్రువపత్రాలతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. దరఖాస్తుదారులు ఎస్ఎస్‌సీ మెమో (పేరు, పుట్టిన తేదీ సరిచేసి ఉంటే కరెక్టెడ్ మెమో), టీసీ, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ ఐడి (వర్తిస్తే), ఆధార్ కార్డు, తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తీసుకురావాలని తెలిపారు. అభ్యర్థులు 29-08-2026 ఉదయం 9.00 గంటలకు ప్రభుత్వ ఐటీఐ (బాలికల), నల్లగొండలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో తప్పనిసరిగా హాజరుకావాలని ప్రిన్సిపాల్ జంజిరాల వెంకన్న పేర్కొన్నారు.

# లెక్చరర్ల వేధింపుల వల్లే రసాయనం తాగి ఆత్మహత్యాయత్నం

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- సమగ్ర విచారణ చేయాలి
- బీఆర్ఎస్‌వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ



**నల్లగొండ-ఆగస్టు 26( సత్యనిష్ఠ)** నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు రసాయనం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్‌వీ దేవరకొండ నియోజ కవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థినులు చేసిన ఆరోపణల ప్రకారం లెక్చరర్ల వేధింపులు, తరగతి గదిలో పరుష పదజాలంతో దూషిం చడం, చదువులో వెనుకబడుతున్నా మనే ఒత్తిడి వంటి కారణాలతో వారు ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలుస్తోందన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రించిన ఏఎన్‌సీ, సంబంధిత లెక్చరర్లపై విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణ డిమాండ్ చేశారు. విద్యార్థులకు భయరహితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.బాధితుల్లో ఆదిరాల వైష్ణవి మరో విద్యార్థిని బాపిశాక భానును వీరిద్దరూ కొండమల్లేపల్లి కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతున్నారని తెలిపారు.విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, ఘటనకు దారితీసిన పరిస్థితులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని బొడ్డుపల్లి కృష్ణ ఉన్నతాధికారులను కోరారు.


# నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ దాతృత్వం అభినంద నీయం





కోదాడ - ఆగస్టు 26 (సత్యనిష్ఠ) నడిగూడెం మండలం వేణు గోపాల పురం గ్రామానికి చెందిన చిగురుపాటి ఉపేందర్ బ్రెయిన్ స్ట్రోక్ రావటంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో లో చికిత్స పొందుతున్నాడు. వైద్యానికి డబ్బులు లేక ఇబ్బంది పడు తున్నాడని తెలుసు కొని బుధవారం సాయంత్రం నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నిర్వాహకులు హాస్పిటల్ వెళ్ళి భార్య జ్యోతి కి 15,200 రూ అందించి మాన వత్వం చాటు కున్నారు. ఈ కార్యక్రమం లో సతీష్, నరేష్, అరుణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబ సభ్యులు బంధువులు నకిరేకల్ పట్టణానికి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ నిర్వా హకులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి



కోదాడ -ఆగస్టు 26 (సత్యనిష్ఠ) కోదాడ రెవెన్యూ డివిజన్ స్థాయిలో పెండింగ్లో ఉన్న జనన మరణ ధ్రువీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేయాలని ఆర్డిఓ సూర్యనారాయణ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు ఎండి మజహార్, సెక్రెటరీ కర్ల విజయరావు.

# మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- **హాజరైన డిఎస్పి శివరామిరెడ్డి**

**నల్లగొండ-ఆగస్టు 26( సత్య నిష్ఠ)**

మిలాద్ ఉల్ నబీ సందర్భంగా నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద మిలాద్ కమిటీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డీఎస్పీ శివ రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, ప్రవక్త ,కరుణ, మానవత్వం, సత్యసంధతను స్మరించుకున్నారు. యువత ప్రవక్త అడుగుజాడలను అనుసరించి సమాజ సేవ చేయాలని వారు సూచించారు స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేశారు. కార్యక్రమంలో నల్లగొండ మిలాద్ కమిటీ అధ్యక్షుడు మసీయుద్దీన్, కార్యదర్శి అభిద్,





వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, వన్ టౌన్ ఎస్ఐ ముత్తయ్య, ఎస్సీ ,ఎస్టీ స్టేట్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కట్టెల శివ కుమార్, గౌస్ మోహినుద్దీన్ హాశం, జాఫర్, సయ్యద్ హాశం, ఎండి సలీం, మొహితుల్లా, జునైద్ హష్మి, షరీపుద్దీన్, ఎండీ అలీముద్దీన్, ఎండీ ఇమ్రాన్, ఫసియుద్దీన్, ఉమేర్, నర్సిరెడ్డి, బ్లడ్ బ్యాంక్ వలంటీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘం ఆఫీస్ బేరర్లు డా.ఎ.ఎ.ఖాన్ గౌరవ అధ్యక్షులు, మహమ్మద్ మోయిజ్ అధ్యక్షులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై, రక్తదాన మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన మీలాద్ కమిటీ ఆఫీస్ బేరర్లను అభినందించారు.

# స్థానిక పోరులో ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- **వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు కోటం జయరాజు మాజీ సర్పంచ్ పిట్ట రామారావు**

**వి.ఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ కార్యకర్తలు, సభ్యులు శక్తివంచన లేకుండా పనిచేయాలని వి.ఆర్. పురం వైసీపీ వైస్ ప్రెసిడెంట్ బంధం రాజు పిలుపునిచ్చారు. బుధవారం రామవరం పంచాయతీ పరిధిలోని సోములగూడెం గ్రామంలో వైసీపీ నాయకులు మాడి, ముత్యాలరావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసీపీ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు పిట్టా రామారావు కోటం జయరాజు మాట్లాడు తూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీలో వైసీపీ అభ్యర్థుల



గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కష్టపడి పనిచేయాలని అన్నారు. ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేస్తే భారీ మెజారిటీతో అధిక స్థానాలను గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని ప్రతి పంచాయతీలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆసు లక్ష్మణరావు, పులి ధర్మరాజు, గంపెన పల్లి చైతన్య, కుంజ నాగేశ్వరరావు, రమేష్ సోల, వీర్రాజు సోల, మేకల నరసింహారావు, ఆసు గోపాలరావు, ముత్యాల సింగరాజు, మురళి సోడి, ముడివి రామారావు, సవలం దుర్గయ్య, సోడి దుర్గాప్రసాద్, ఉయిక రాజబాబు, కుంజ రవి, సరియం మూతయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్లో కనీస సౌకర్యాలను, వసతులు ఏర్పాటు చేయాలి

**సత్యనిష్ఠ ఆర్ సి హుజుర్నగర్**

గరిడేపల్లి బస్ స్టాండ్ లో కనీస వసతులు కల్పించాలి అని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం కనీస వసతులు కల్పించాలి అని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్న నిరహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ

గరిడేపల్లి బస్టాండ్ ను ఆధునికరించటం సంతోషకరమైన విషయమని, దీనికి ఆర్టిసి వారిని సిపిఐ పార్టీ అభినందిస్తోందని, కానీ బస్టాండ్ ని ఆధునీకరించిన తర్వాత కోదాడ వైపు వెళ్తున్న బస్సులను మాత్రమే బస్ స్టాండ్ లోకి తెప్పిస్తున్నారని, అలాగా కాకుండా మిర్యాలగూడ వైపు వెళ్తున్న బస్సులను కూడా బస్టాండ్ లోకి రప్పించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను కోరారు. మిర్యాలగూడ వైపు వెళ్తున్న బస్సులు బస్టాండ్లోకి రాకపోవడం వలన బస్సు దిగిన వాళ్ళు, మళ్ళీ బస్టాండ్



లోకి రావాలంటే ఇబ్బంది పడుతున్నారని బస్టాండ్ అన్నాక అన్ని వైపుల నుండి వెళ్లే బస్సులు బస్టాండ్ లోకి వచ్చి వెళ్లాల్సిన కనీస ధర్మం పాటించకుండా ఒకపక్క ఒకవైపు బస్సులు రావడం, మరోపక్క వెళ్లే బస్సులు రాకపోవడం వలన, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులు గమనించి ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, రోడ్ మధ్యన ఉన్న డివైడర్ లో అడ్డుగా పెట్టిన భారీకేడ్లు తొలగించి, కోదాడ వైపు వెళ్లే బస్సులను కూడా బస్టాండ్లకు రప్పించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు. అలాగే బస్టాండ్ లో కనీసం మౌలిక వసతులు లేకపోవడం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, ముఖ్యంగా మహిళ ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారని బస్టాండ్ లో బాత్రూంలు లేవని మంచినీటి వసతి లేదని తక్షణమే బాత్రూంలను, మంచి నీటి వసతిని కల్పించాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజన్ రెడ్డి, పోకల ఆంజనేయులు, పంగ సైదులు, ప్రతాని సైదులు, బొందయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# 1/70 చట్టం కేవలం పేపర్లకే పరిమితమా?

- **అమలు చేయాల్సిన అధికారులు ఎక్కడ?**
- **పోలవరం జిల్లాలోని ఐఏఎస్ అధికారులు, ఐటీడీఏల వైఖరిపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఘాటు విమర్శ**

**వీఆర్ పురం–సత్య నిష్ఠ**



పోలవరం జిల్లా భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఆదివాసీలకు సంక్రమించిన ప్రత్యేక హక్కులు, చట్టాలు ఏజెన్సీ ప్రాంతంలో కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయడంలో పోలవరం జిల్లాలోని యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. బుధవారం రోజున చింతూరు మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ... పోలవరం జిల్లాలో ముగ్గురు ఐఏఎస్ అధికారులు బాధ్యతల్లో ఉన్నప్పటికీ ఏజెన్సీ చట్టాల రక్షణపై ఏమాత్రం శ్రద్ధ చూపకపోవడం తీవ్ర విచారకరమని విమర్శించారు. ఏజెన్సీలోని ప్రతి మండల కేంద్రంలోనూ గిరిజనేతరులు విచ్చలవిడిగా వ్యాపార దుకాణాలు, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, గిరిజన సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటైన ఐటీడీఏలు తమకేమీ పట్టనట్లు బాధ్యతారాహిత్యంగా చూడటం దారుణమని మండిపడ్డారు. ఆదివాసీల భూములను, చట్టాలను కాపాడలేని పక్షంలో ఇక ఏజెన్సీలో ఐటీడీఏలు ఉండి దండగా అని ఆయన తీవ్రంగా నిలదీశారు. పోలవరం జిల్లా పరిధిలోని చింతూరు, మోతుగూడెం, మారేడుమిల్లి మరియు రంపచోడవరం మండలాల్లో గిరిజనేతరులు నిర్మించిన అక్రమ రిసార్టులు, నివాసాలు, వ్యాపార సముదాయాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేసి నెలలు గడుస్తున్నా అధికారుల్లో చలనం లేకపోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉందోచ్చునని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గారికి, తహసీల్దార్లకు లిఖితపూర్వక దరఖాస్తులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి జవాబుదారీతనం లేదా క్షేత్రస్థాయి విచారణ లేకపోవడం వెనుక జిల్లా స్థాయి అధికారులకు కూడా ముడుపులు అందుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కుంజా శ్రీను ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన చట్టాలను పక్కనబెట్టి అక్రమార్కులకు కొమ్ముకాయడం అంటే ఐదవ షెడ్యూల్‌ను, భారత రాజ్యాంగాన్ని ప్రత్యక్షంగా అవమానించడమేనని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ఏరియాల భూ బదిలీ క్రమబద్ధీకరణ చట్టం 1/70 లోని సెక్షన్ 3(1) ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు భూముల బదిలీ పూర్తిగా నిషేధించబడిందని, సెక్షన్ 3(5) మరియు సెక్షన్ 6(ఛ) ప్రకారం ఏజెన్సీలో అక్రమంగా నిర్మించిన రిసార్టులు, వ్యాపార దుకాణాలను తక్షణమే స్వాధీనం చేసుకుని తొలగించే అధికారం ప్రభుత్వానికి ఉన్నా అధికారులు నిద్రనటిస్తున్నారని విమర్శించారు. 1/70 చట్టాన్ని తొక్కిపెడుతూ గిరిజనుల భూహక్కులను కాలరాస్తున్న జిల్లా కలెక్టర్ స్థాయి నుండి స్థానిక వీఆర్ఓ, పంచాయతీ కార్యదర్శుల వరకు అధికారులందరిపైనా ఏపీ సివిల్ సర్వీసెస్ (కండక్ట్) రూల్స్ ప్రకారం శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, అలాగే అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే అక్రమ రిసార్టులు, కట్టడాలపై చర్యలు తీసుకోకపోతే చట్టపరమైన న్యాయపోరాటంతో పాటు ఏజెన్సీ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు కూర చిట్టిబాబు, పరిషత్ నాయకులు తెల్లం వెంకటేశ్వర్లు, వెట్టి సురేష్, కూర లక్ష్మణ్ రావు, జేఈసీ చింతూరు డివిజన్ కన్వీనర్ జల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం సిపిఐ(యం) పాదయాత్ర



- **ఆగస్ట్ 29 నుంచి 31 వరకు జరిగే పాదయాత్ర**
- **కల్లూరి మల్లేశం, సిపిఐ(యం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**

భువనగిరి –ఆగస్టు 26 (సత్యనిష్ఠ ప్రతినిధి ): యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(యం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆగస్ట్ 29 నుంచి 31 వరకు నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. పెద్దకందుకూరు గ్రామంలో సిపిఐ(యం) ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రకు సంబంధించిన గోడపత్రికను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న బస్వాపురం, గంధమల్ల ప్రాజెక్ట్ లను బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ,ధర్మారెడ్డి కాలువలను పూర్తి చేయడం కోసం పెండింగ్ లో ఉన్న బడ్జెట్ నీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనేక ప్రాంతాలు సాగునీటి వసతులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వాలు హామీలకే పరిమితం చేస్తున్నాయని విమర్శించారు. ఆలేరు నియోజకవర్గంలోని గ్రామాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రాజెక్టులు, కాలువలు, చెరువుల అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ ప్రాజెక్టులకు అవసరమైన నిధులను కేటాయించి, నిర్ణీత కాలపరిమితిలో పనులు పూర్తి చేయాలని కోరారు. సాగునీరు అందితే ఈ ప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి చెందడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు.

# జూబ్లీహిల్స్ సీఐ ముత్తు యాదవ్‌పై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలి

- **రాజకీయ ఒత్తిళ్ల కారణంగా బీసీ అధికారులను టార్గెట్ చేయడం సరికాదు**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**





హైదరాబాద్–ఆగస్టు 26 (సత్య నిష్ఠ):రాజకీయ ఒత్తిళ్ల కారణంగా బలహీన వర్గాలకు చెందిన జూబ్లీహిల్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ముత్తు యాదవ్‌ను సస్పెండ్ చేయడం సరికాదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఆలస్యం జరిగిందనే ఆరోపణల ఆధారంగా ఒక బీసీ వర్గానికి చెందిన పోలీసు అధికారిని టార్గెట్ చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. రాజకీయ ఒత్తిళ్లు, వివిధ కారణాలతో బలహీన వర్గాలకు చెందిన అధికారులు బలిపశువులుగా మారడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ ఘటన జరిగినా పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, కేవలం ఆరోపణల ఆధారంగా అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. బీసీ అధికారులపై వివక్ష చూపకుండా వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.జూబ్లీహిల్స్ సీఐ ముత్తు యాదవ్‌పై విధించిన సస్పెన్షన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే ఎత్తివేసి, ఆయన కు న్యాయం చేయాలని బీసీ జేఏసీ తరఫున జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి చేశారు.